బల్దియా డిస్కౌంట్ ఆఫర్

- ముందస్తు పన్ను చెల్లింపుపై ఐదు శాతం తగ్గింపు
- ప్రజలకు అవగాహన కల్పిస్తాం
- వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేశ్

వేములవాడ, ఏప్రిల్ 9: మున్సిపల్ పరిధిలో ఆస్తిపన్ను ముందస్తు చెల్లింపుదారులకు ఉన్నతాధికారులు డిస్కౌంట్ ఆఫర్‌ను మళ్లీ అమలు చేశారు. ఆస్తి పన్నులో ఐదు శాతం డిస్కౌంట్ ఆఫర్ ఈ నెల 30వరకు ఉందని, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ అన్వేశ్ కోరారు. ఇప్పటికే ₹8లక్షల వరకు పట్టణ ప్రజలు డిస్కౌంట్‌లో ఆస్తిపన్ను చెల్లించారని ఆయన తెలిపారు. బల్దియాలో డిస్కౌంట్ ఆఫర్‌కు గతేడాది భారీగా స్పందన వచ్చిందని, ఈ ఏడాది విస్తృత ప్రచారం చేసి, ప్రజలను చైతన్యపరుస్తామని కమిషనర్ వెల్లడించారు.

డిస్కౌంట్‌లో ఆస్తిపన్ను స్వీకరిస్తున్న మున్సిపల్ మేనేజర్ సంపత్‌రెడ్డి, సిబ్బంది

పురపాలక సంఘం పరిధిలో..

మున్సిపల్ సంఘం పరిధిలో మొత్తం 13, 152 నివాసాలు ఉన్నాయి. ఇందులో ఆస్తి పన్నుల డిమాండ్ ₹3.80కోట్లు ఉన్నది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24 మార్చి 31నాటికి ₹3.50కోట్ల ఆస్తి పన్నులు వసూలు చేశారు. 92శాతం ఆస్తి పన్నుల వసూలు చేసి బిల్ కలెక్టర్‌లు ప్రతిభ చూపారు.

ఐదు శాతం డిస్కౌంట్ ఆఫర్

మున్సిపల్‌లో ఆస్తిపన్ను ముందస్తుగా చెల్లించే యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు శాతం డిస్కౌంట్‌ను ఈ ఏడాది కూడా అమలు చేసింది. వేములవాడ మున్సిపల్ పరిధిలో గతేడాది డిమాండ్ ₹2కోట్ల 86లక్షలు ఉండగా, ₹95లక్షల వరకు ఆస్తి పన్నులను డిస్కౌంట్ ఆఫర్‌లో యజమానులు చెల్లించి సద్వినియోగం చేసుకున్నారు. ఇప్పటికే వారంలోనే ₹8లక్షలు వసూలు కాగా, ఈ ఏడాది డిమాండ్ ₹3కోట్ల వరుకు ఉండగా, కోటిన్నర రూపాయలకు పైగా వసూలు చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ నెల30వరకు ఐదు శాతం డిస్కౌంట్‌తో చెల్లించుకునేందుకు అవకాశం ఉన్నదని ఆయన చెప్పారు.

విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పిస్తాం

ముందస్తుగా ఆస్తిపన్నులు చెల్లించే యజమానులకు ప్రభుత్వం ఈ ఏడాది కూడా ఐదు శాతం డిస్కౌంట్‌తో చెల్లించే అవకాశం కల్పించింది. ఇప్పటి వరకు ₹8లక్షలు వసూలు చేశాం. గతేడాది మున్సిపల్‌లో డిస్కౌంట్ ద్వారా ₹95లక్షల ఆస్తి పన్నులను వసూలు చేశాం. ఈ ఏడాది మరింత విస్తృత ప్రచారం చేసి కోటిన్నర రూపాయల వరకు వసూలు చేసేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తాం. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– అన్వేశ్, కమిషనర్ (వేములవాడ)

కోనరావుపేట మండలం హనుమాన్‌తండాలో రోడ్డుపై పోసిన ధాన్యపు రాశులు

రోడ్లపైనే ధాన్యం

- తరుచూ ప్రమాదాలు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

పలు గ్రామాల్లో ఇప్పటికే వరి కోతలు ప్రారంభం కాగా, రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నారు. ప్రభుత్వం పలుచోట్ల కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, సరైన ఖాళీ స్థలం లేకపోవడంతో అన్నదాతలు పంటను విక్రయించుకొనేందుకు ఇబ్బందిగా పడుతున్నారు. రెండు వరుసల రహదారికి ఓ వైపు ధాన్యం పోసి ఆరబెడుతున్నారు. ఇరుకైన రోడ్డులో వాహనాలు ఎదురెదురుగా వచ్చిన సమయంలో, రాత్రి వేళలో ధాన్యపు రాశులతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల మరిమడ్ల పరిధిలో హమ్మదూ షన్‌పల్లె, తాటిపల్లె గ్రామాల మధ్యలో రోడ్డుపై పోసిన ధాన్యం కుప్పలను గమనించక ఓ వాహనదారుడు గాయపడ్డాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై ధాన్యం పోయకుండా చూడాలని వాహనాదారులు కోరుతున్నారు.

- కోనరావుపేట, ఏప్రిల్ 9

శ్రీరామనవరాత్రోత్సవాలు ప్రారంభం

శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

వేములవాడ టౌన్, ఏప్రిల్ 9: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ రాజన్న ఆలయంలో శ్రీరామనవరాత్రోత్సవాలు మంగళవారం ఉదయం స్థానాచార్యుడు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారు హంస వాహనంపై విహరించారు.

మల్యాలలో విషాదం

చందుర్తి, ఏప్రిల్ 9: హైదరాబాద్‌లో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడగా, మల్యాలలో పండగపూట విషాదం నెలకొన్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చింతం రాజేశం-భూమక్క దంపతుల కుమార్తె మాధురి(23)కి మూడేండ్ల క్రితం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీకి చెందిన యువకుడితో వివాహమైంది. ప్రస్తుతం వీరు హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఈ క్రమంలో మాధురి మంగళవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో పుట్టినిల్లు అయిన మల్యాలో విషాదం నెలకొన్నది. మాధురికి ఏడాది పాప ఉన్నది. కాగా, మాధురి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

పుట్టల మల్లన్న సన్నిధిలో విప్

కోనరావుపేట, ఏప్రిల్ 9: నిమ్మపల్లి పరిధిలోని పుట్టల మల్లన్న స్వామివారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఒగ్గు పూజారులు విప్‌కు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి కండువా కప్పి సత్కరించారు. ఇక్కడ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు పాషా, నేతలు ఉన్నారు.

సుద్దాలలో నిత్యాన్నదానం

కోనరావుపేట, ఏప్రిల్ 13: సుద్దాలలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 13నుంచి వృద్ధులు, సాధువులకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆలయ దైవనంద స్వామి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి దివ్యాశీస్సులతో నిత్యాన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

స్వామివారికి ముడుపులు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 9: ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు బాగుండాలని కోరుతూ నారాయణపూర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో రైతులు ముడుపులుకట్టారు. మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ రైతులు నారాయణరెడ్డి, మల్లారెడ్డి, తదితరులుఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

CHANGE OF NAME

★I, SIRIPURAPU PRASAD, R/o. 1-132, Gopalraopet, Ramadugu, Karimnagar, TS, Have changed my name as SIRIPURAM PRASAD, S/o. SATHYANARAYANA
NT-328448

★I, KANKANALA PRABHAKAR, R/o. 5-53/1, Ghanmukla, Veenavanka, karimnagar, TS, Have changed my name as KANKANALA PRABHAKAR REDDY, S/o. KANKANALA MALLA REDDY
NT-328448

★I, KANKANALA MALLAIAH, R/o. 1-84, Ellandhakunta, Karimnagar, TS. changed my name as KANKANALA MALLA REDDY, S/o. RAJAPAPAIAH
NT-328448

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సంఘాలు-కార్యవర్గాలు

రుద్రంగి, ఏప్రిల్ 9: మానాలలోని శంభులింగేశ్వర స్వామి ఆలయ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా కొండ రాజేందర్‌గుప్తా, వైస్ చైర్మన్‌గా వైస్ ఎంపీపీ పీసరి భూమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక్కడ వీడీసీ చైర్మన్ గోపిడి రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ బాదనవేని రాజారాం, నాయకులు గంగారెడ్డి, తూం జలపతి, జక్కు మోహన్, నాయిని రాజేశం, జక్కుల లక్ష్మీనర్సయ్య, జక్కు వంశీ ఉన్నారు.

మున్నూరుకాపు సంఘం ..

రుద్రంగిలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి మున్నూరుకాపు నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెలుకల గంగాధర్, ఉపాధ్యక్షుడిగా ఎర్రం చిన్నారెడ్డి, కోశాధికారిగా ఆకుల గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా కాలువ అనిల్, సహాయ కార్యదర్శిగా గణేశ్ ఎన్నికయ్యారు.

పద్మశాలీ సంఘం ..

రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయ పద్మశాలీ సంఘ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాసని ఓంప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా మంచె రమేశ్, ఉపాధ్యక్షుడిగా పులి లక్ష్మీరాజం, కోశాధికారిగా బాసని దయానందం, కార్యదర్శిగా మ్యాకల రమేశ్‌ను ఎన్నుకున్నారు.

రెడ్డి సంఘం ..

రుద్రంగి లోని రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రిక్కల జగన్, ప్రధాన కార్యదర్శిగా నాగులపెల్లి రవి, ఉపాధ్యక్షుడిగా పుట్టుకపు మహేశ్, సలహాదారుడిగా జే గంగారాజం ఎన్నికయ్యారు.

గంభీరావుపేట: రామాలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న పురోహితులు

ఇల్లంతకుంట: కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఉగాది సంబురాలు

ఘనంగా ఉగాది సంబురాలు

- ఆలయాల్లో పంచాంగ శ్రవణం
- వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

వేములవాడ టౌన్: రాజన్న ఆలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న ఉప ప్రధాన అర్చకుడు శరత్‌శర్మ

జిల్లా వ్యాప్తంగా ఉగాది పర్వదినాన్ని ఘనంగా జరుపుకొన్నారు. నూతన తెలుగు సంవత్సరం క్రోదినామ సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇంటిల్లిపాది ఉగాది పచ్చడి సేవించి, స్వీట్లు ఆరగించారు. సాయంత్రం వేళలో అర్చకులు పంచాంగ శ్రవణం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అలాగే వేములవాడ రాజన్న ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై ఉప ప్రధాన అర్చకుడు చంద్రగిరి శరత్‌శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. స్వామివారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు.

– వేములవాడ టౌన్/ సిరిసిల్ల టౌన్/ రుద్రంగి/ ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట/గంభీరావుపేట/ తెలంగాణ చౌక్/వేములవాడ రూరల్/ కోనరావుపేట/సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 9

వేములవాడ టౌన్: ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి: పంచాంగ శ్రవణం వింటున్న జడ్పీటీసీ మీనయ్య, నాయకులు.

తెలంగాణ చౌక్: సిరిసిల్ల పట్టణంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి స్వప్నికకు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, ఏప్రిల్ 9 : క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఇదివరకు 45 మెడల్స్ సాధించి, వచ్చే నెల 5న హాంకాంగ్‌లో జ రుగనున్న పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొననున్న ధర్మపురికి చెందిన రంగు విరంచి స్వప్నికకు రూ.2.50లక్షల ఆర్థిక సాయా న్ని మంగళవారం ప్రభుత్వ విప్ చేతులమీదుగా అందజేశారు. ధర్మపురి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంగనబట్ల దినేశ్, ఇందారపు కిరణ్ మిత్రబృందం ఆధ్వర్యం లో రూ.2లక్షలు జమచేసి అందించగా, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ తనవంతు గా రూ.50 వేలను మొత్తం రూ.2.50లక్షలు స్వప్నికకు అందజేశారు. అనంతరం స్వప్నికను సన్మానించారు. విప్ మాట్లాడుతూ, క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తామని, స్వప్నిక అంతర్జాతీయ స్థాయి లో రాణించాలని ఆకాంక్షించారు.

బెల్టుషాపులపై దాడి

కథలాపూర్, ఏప్రిల్ 9: దూలూర్‌లో బెల్టుషాపుపై మంగళవారం పోలీసులు దాడులు చేశారు. పిడుగు పెద్దగంగారెడ్డి అక్రమంగా మద్యం విక్రయించడంతో రూ.14వేలు విలువైన మద్యం స్వాధీనం చేసుకొని, అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 9: వెంకటాపూర్‌కు చెందిన అబ్దుల్ రహీం అలియాస్ రాయబోసు (45) సోమవారం అనుమానాస్పదంగా మృతి చెందాడు. తన కొడుకు రహీంను హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ తల్లి రాజ్ బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఐ కిరణ్‌కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బీసీల ఐక్యతతోనే హక్కుల సాకారం

మారుతీనగర్, ఏప్రిల్ 9 : బీసీల ఐక్యతతోనే హక్కులు సాకారమవుతాయని జి ల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం మెట్‌పల్లి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి పట్టణ నూతన ప్రధాన కార్యదర్శిగా కలికోట శ్రీకాంత్, మహిళా సంఘ అధ్యక్షురాలిగా నేమూరి వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా తప్పెట రజని, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బీమనాతి విజయ్, ఉపాధ్యక్షులుగా గుండవేని శేఖ ర్, బండారి రమేశ్, కార్యదర్శిగా మారంపెల్లి సదానందం, సంయుక్త కార్యదర్శులు గా శంబోజి వివేక్, పులి మామిడి తిరుమల్‌ను జిల్లా అధ్యక్షుడు నరేశ్ ఆదేశాలమేర కు నియమించి నియామక పత్రాలను అందజేశారు. వీరి ఎన్నికపై పలువురు బీసీ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మామిడి కొనుగోలు కేంద్రం ప్రారంభం

పోరుమల్లలో మామిడి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రైతులు

మేడిపల్లి, ఏప్రిల్ 9 : మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో మంగళవారం 'పోరుమల్ల మ్యాంగో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్' ద్వారా మామిడి కొనుగోలు కేంద్రాన్ని కొబ్బరికాయ కొట్టి రైతులు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధర పొందాలని చైర్మన్ కొంగరి సంజీవ్ సూచించారు. ఇక్కడ డైరెక్టర్లు తౌటి తిరుపతిరెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాస్, నల్ల రాజు, బేతి అనిల్, జైపాల్ తిరుపతి, విగ్రో కంపెనీ ప్రతినిధులు, ఎఫ్‌పీవో సభ్యులు ఉన్నారు.

'పుష్ప-2'లో మల్యాల యువకులు

పుష్ప-2 సినిమా షూటింగ్ స్పాట్‌లో మల్యాల యువకులు

మల్యాల, ఏప్రిల్ 9: పుష్ప-2 సినిమాలో మండలానికి చెందిన పలువురు యువకులు పులి వేషధారణలో కనిపించనున్నారు. మల్యాలలో ప్రతీ ఏటా మొహర్రం పండుగ నేపథ్యంలో గ్రామ యువకులు వేసే పులి వేషధారణను చూసిన ప్రొడక్షన్ బృందం సినిమాలో అవకాశం కల్పించింది. 14 కళారంగాల వారికి ఆహ్వానం పలుకగా, వాటిలో మల్యాలకు చెందిన 15 మంది యువకులకు పాటలో పులి వేషధారణలో నృత్యం చేసే అవకాశం లభించింది. మల్యాలకు చెందిన గడ్డం సంపత్ నేతృత్వంలో పదిహేను మంది 45 రోజులపాటు పాట చిత్రీకరణలో పాల్గొని, ఇటీవలే స్వగ్రామానికి వచ్చినట్లు సంపత్ తెలిపారు.

బస్సు సౌకర్యం కల్పించండి

వీర్నపల్లి, ఏప్రిల్ 9: మారుమూల గిరిజన గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు వన్‌పల్లి ఎంపీటీసీ బానోత్ పద్మ మంగళవారం వినతి పత్రం అందించారు. కోరుట్ల నుంచి మానాల, వీర్నపల్లి మీదుగా ఎల్లారెడ్డిపేట వరకు గతంలో ఉన్న బస్సును పునరుద్ధరించాలని కోరారు.

మాజీ సర్పంచ్‌కి పరామర్శ

శ్రీనివాస్‌యాదవ్‌ను పరామర్శిస్తున్న తోట ఆగయ్య

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 9: గొల్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్ తండ్రి గాలయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మంగళవారం పరామర్శించారు. గాలయ్య మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం

సారంగాపూర్, ఏప్రిల్ 9 : పోతారంలో సోమవారం రాత్రి తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం జరిగింది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం, బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల మల్లేశ్ మండలంలోని పోతారం గ్రామంలో ప్రైవేట్ ఆర్ ఎంపీగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. సోమవారం రాత్రి బంధువుల ఇంట్లో శుభకార్యానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. మంగళవారం ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లోలోని బీరువాలో ఉన్న తులం బంగారం, బంగారు రింగులు, రూ.6వేలు నగదు దొంగిలించినట్లు గుర్తించారు. మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అంజన్న అన్నదానసత్రానికి విరాళం

మల్యాల, ఏప్రిల్ 9: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలోని నిత్యాన్నదాన నిధికి హైదరాబాద్‌కు చెందిన కాచెట్టి మనోహర్ రూ.లక్ష విరాళాన్ని అందజేసినట్లు ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్య తెలిపారు. అన్నదాన సత్రం ఇన్‌చార్జి రాజేందర్‌రెడ్డి దాతనగదును అందజేయగా, రశీదును అందజేశారు. ఇక్కడ ఆలయ ఇన్‌స్పెక్టర్ సంపత్, లక్ష్మీరాజం, ధర్మేందర్, తదితరులు ఉన్నారు.